బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

బాధిత కుటుంబాలకు భరోసాగా..

- పలువురిని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్, జూన్ 7: జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. అండగా ఉంటానని భరోసానిచ్చారు. ధర్మారంలో బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మైలారపు గంగారాం గుండె పోటుతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. చర్లపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు నాగార్జున తండ్రి ఇత్తడి లక్ష్మారెడ్డి గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, ఇదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఇత్తడి తిరుపతి తండ్రి గంగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను, దూమాల నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గిద్దె శంకర్, అంకం సతీశ్, ధనేశ్వర్ రావు, గిద్దె రాజు, సూర్య ప్రకాశ్, వంశీ, గంగారాం, తిరుపతి, విజయ్, మైపాల్, అశోక్, సుమన్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

సర్వేనంబర్ల వారీగా నమోదు చేయాలి

జగిత్యాల టౌన్, జూన్ 7 : జిల్లాలోని ప్రతి ఏఈవో సర్వే నంబర్ల వారీగా పంటలను నమోదు చేయాలని కలెక్టర్ షేక్ యా స్మిన్ భాష సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వ్యవసాయాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు జీలుగ 9957 హెక్టార్లు, జనుము 8923 హెక్టార్లలో సాగైందన్నారు. గొల్లపల్లి, కొడిమ్యాల, కోరుట్ల, మెట్‌పల్లిలో సుమారు 98 హెక్టార్లలో నారుమడులు పోశారని వెల్లడించారు. శుక్రవారం వరకు జగిత్యాల జిల్లాకు జీలుగ విత్తనాలు 14, 300 క్వింటాళ్లు కేటాయించారన్నారు. అవసరమైన యూరియా 18,105 మెట్రిక్ టన్నులు, డీఏపీ 2485, ఎంవోపీ 230, ఎస్ఎస్‌పీ 555, కాంప్లెక్స్ 8209 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. చనిపోయిన రైతు కుటుంబానికి రూ. 5 లక్షల రైతు బీమాను చెల్లించాలని అధికారులకు సూ చించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు నేస్తంను రైతు వేదికల్లో వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, శాస్త్రవేత్తలతో అనుసంధానించాలన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి మండలంలోని లైసెన్సు డీలర్ల షాపులు, చెక్‌పోస్టులు, కొరియర్ సర్వీసులు, ఆర్టీసీ కొరియర్ సర్వీసులు, సరిహద్దుల్లో క్షు ణ్ణంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు.

కలెక్టర్ యాస్మిన్ బాషా

ఫ్రీ వీసా పేరిట మోసం చేసిన ఒకరిపై కేసు నమోదు

సారంగాపూర్, జూన్7: మండలంలోని పెంబట్లకు చెందిన అరికె శ్రావణ్ కుమార్ బంధువు నిమిశ రాకేశ్ వద్ద ఖతార్ వెళ్లడానికి ఫ్రీ వీసా కోసం రూ,3.50 లక్షలు తీసుకొని మోసం చేశాడని బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ దత్తాద్రి తెలిపారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Karimnagar-Hyd Highway Road, R.K.Colony Residential & Commercial 6 Guntas Plots are available. Contact on: 7780646886.
NT-327730

CHANGE OF NAME

★I, MOHAMMAD IBRAHEEM S/o MOHAMMAD AHMED PASHA (ols name) Age 40 Years, R/o H.No: 6-75, Razvi Colony, Mandal Kannala, Dist Karimnagar., I have Changed my name as MOHAMMAD IBRAHIM S/O MOHAMMAD AHMED PASHA (New Name).
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కొండగట్టు హుండీ @ 1.09 కోట్లు

మల్యాల, జూన్ 7: కొండగట్టు హనుమాన్ ఆలయ 34 రోజుల హుండీ ఆదాయం రూ. 1,09,62,169 సమకూరిందని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఇన్‌చార్జీ ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. 12 హుండీలను తెరిచి లెక్కించగా మిశ్రమ బంగారం 044 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 800 గ్రాములు , విదేశీ కరెన్సీ 50 నోట్లు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో హుండీ లెక్కింపు పరిశీలకులు సంజీవరెడ్డి, ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్‌శర్మ, చంద్రశేఖర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్లు లక్ష్మిరాజం, సంపత్ ఉన్నారు.

ఆరుగురిపై అదనపు వరకట్నం కేసు..

సారంగాపూర్, జూన్7: బాధితురాలి ఫిర్యాదు మేరకు శుక్రవారం ఆరుగురిపై అదనపు వరకట్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దత్తాద్రి పేర్కొన్నారు. మండలంలోని లచ్చనాయక్ తండాకు చెందిన గుగులోత్ దివ్యను మల్లాపూర్ మండలంలోని వేంపల్లి కి చెందిన యతీశ్ మూడు నెలల కిత్రం ప్రేమ పెళ్లి చేసుకున్నాడు. భర్త యతీశ్ అత్త, మామ, ఆడబిడ్డ, పిల్లగాని మేనమామలు వరకట్నం తేవాలని వేధించగా దివ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆరుగురిపై కేసు ఫైల్ చేశామని వెల్లడించారు.

గ్రూప్-1 ప్రశాంతంగా రాయాలి

జగిత్యాల, జూన్ 7: గ్రూప్ -1 ప్రిలిమినరీకి హాజరయ్యే అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాయాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు పరీక్ష ఉంటుందన్నారు. 9 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని పేర్కొన్నారు. 10 గం టలు దాటితే అనుమతించబోమన్నారు. కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, టాబ్లెట్ లు, పెన్ డ్రైవ్ లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, మ్యాథమేటికల్ టేబుల్స్, లాగ్‌బుక్‌లు, లాగ్‌టేబుల్‌లు, వాలెట్, హ్యాండ్ బ్యాగులు, జోలాలు, పౌ చ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్టులు, లూజ్ షీట్‌లు తెచ్చుకో వద్దన్నారు.

రండి..మా బడిలో చేరండి

- ఊరూరా బడిబాట ర్యాలీలు
- ఇంటింటికీ వెళ్లి సర్కారు స్కూళ్లపై తల్లిదండ్రులకు టీచర్ల అవగాహన

జగిత్యాల రూరల్, జూన్7: మండలంలోని గుల్లపేట, చలిగల్ తదితర గ్రామాల్లో శుక్రవారం బడిబాట ర్యాలీలు తీశారు. ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి సర్కారు స్కూళ్లలో సౌకర్యాలు, బోధనాతీరుపై తల్లిదండ్రులకు వివరించారు. మీ పిల్లలను మా బడిలో చేరండని ఆహ్వానించారు. చలిగల్‌లో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్లు కొక్కుల రాజేశ్, కొరుట్ల మహేష, ఎంపీడీవో రమాదేవి పాల్గొన్నారు. గుల్లపేటలో న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి బడిబాటలో పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్: ధరూర్‌లో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

బీర్‌పూర్‌లో బడిబాట ర్యాలీ

కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు గోవర్ధన్, బురుగుపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రజిని కాంత్, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో..

సారంగాపూర్, జూన్ 7: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో రెండోరోజూ శుక్రవారం బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీలు తీశారు. ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు సర్కారు బడుల్లోని వసతులు, విద్యాబోధనాతీరుపై అవగాహన కల్పించారు. ఎంపీపీ మసర్తి రమేశ్, ఎంఈవో భీమయ్య, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మెట్‌పల్లిలో..

మారుతీనగర్, జూన్ 7: మెట్‌పల్లి పట్టణంలో ఉపాధ్యాయులు శుక్రవారం బడిబాట నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు యూనిఫాం, మధ్యాహ్న భోజనం తదితర సదుపాయాలను వివరిస్తూ ఉపాధ్యాయులు ర్యాలీ తీశారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఇంటింటా సర్వే చేపట్టారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు నంబి రాజేందర్‌శర్మ, శేషశయన, రాజేంద్రప్రసాద్, నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మెట్‌పల్లిలో బడిబాట ర్యాలీలో టీచర్లు

నేడు విద్యుత్ అంతరాయం

జగిత్యాల, జూన్ 7: జగిత్యాలలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు 33 కేవీ టౌన్ సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ దృష్ట్యా రాంబజార్, పురాణిపేట, ఎల్‌జీ రాంలాడ్జి ఏరియా, అంగడీబజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణానగర్, ఆరవిందనగర్, మార్కండేయ టెంపుల్, టాకాసంధి, సాయిరాం నగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్‌పల్లి, గణేశ్ టెంపుల్, బైపాస్ రోడ్డు, శ్రీరాం నగర్, వెంకటాద్రినగర్ ఏరియాల్లో కరెంట్ ఉండదన్నారు. అలాగే ఉదయం 8 గంటల నుంచి 12 వరకు 33/11 చల్‌గల్, మోతెసబ్ స్టేషన్లలో మెయింటెనెన్స్ చర్లపల్లి, చల్‌గల్, మోరపల్లి, మోతె, వెల్దుర్తి, గొల్లపల్లి గ్రామాలు, జిల్లా కేంద్రంలోని జంబిగద్దె ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు టీఆర్‌నగర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా కరెంట్ సరఫరా ఉండదని ఏడీవో జవహర్‌లాల్ నాయక్ తెలిపారు. విద్యానగర్ సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ దృష్ట్యా జగిత్యాల-2 పరిధిలో పాత బస్టాండ్, విద్యానగర్, ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల రోడ్డు, రాజీవ్ చౌక్, ధర్మపురి బైపాస్ రోడ్డు, గాయత్రీ టెంపుల్ ఏరి యా, గొల్లపల్లిరోడ్, తాతమ్మ గుడి ప్రాంతం, విజయపురి, దయాల్ నగర్, బైపాస్ రోడ్, సీతారాంనగర్ కాలనీ, శంకులపల్లి, బీరయ్యగుడి ప్రాంతం, కొత్తవాడ, హనుమాన్ వాడ, గంజ్ స్ట్రీట్, టవర్‌సర్కిల్, ఖాజీపురా, ఉస్మాన్‌పురా, హజారీ వీధి, సుతారిపేట్, వంజరివాడ, లడ్డూ ఖాజా చౌరస్తా శివ వీధి, పాత బస్టాండ్, అన్నపూర్ణ చౌరస్తా, విద్యానగర్, మిషన్ కాంపౌండ్, బ్రాహ్మణ వాడ, సివిల్ దవాఖాన, తహసీల్ చౌరస్తా, తిప్పన్నపేట, గోపాల్‌రావుపేట, పెర్కపల్లి గ్రామాల్లో కరెంట్ సరఫరా నిలిపి వేస్తామమని ఏఈ సంతోష్ కుమార్ వెల్లడించారు.

పొలాస సబ్ స్టేషన్ పరిధిలో..

జగిత్యాల రూరల్, జూన్7: జగిత్యాల మండలంలోని పొలాస సబ్ స్టేషన్ 33,11కేవీ, 33,11కేవీ లక్ష్మీపూర్‌లలో మరమ్మతుల దృష్ట్యా శనివారం మధ్యాహ్నం 3:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు కరెంట్ ఉండదని విద్యుత్ అధికారి సుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొలాస సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, పొలాస, గుల్లపేట, అనంతారం గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వెల్లడించారు.

రేచపల్లి సబ్ స్టేషన్ పరిధిలో..

సారంగాపూర్, జూన్7: మండలంలోని రేచపల్లి 33,11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ సతీశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేచపల్లి, మ్యాడారం తండా, భీంరెడ్డిగూడెం, లచ్చునాయక్ తండా, రంగపేట, ఒడ్డెరకాలనీల్లో కరెంట్ ఉండదన్నారు.

మల్యాలలో..

మల్యాల, జూన్ 7 : మండలంలోని మల్యాల, తక్కళ్లపల్లి, మద్దుట్ల గ్రామాల్లోని విద్యుత్ ఉపకేంద్రాల్లోని 33/11 కేవీ విద్యుత్ వైర్ల మరమ్మతు నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మల్యాల ఏడీఈఈ బాలలింగం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు మల్యాల, ముత్యంపేట, రాజారాం, నూకపల్లి, తక్కళ్లపల్లి, మ్యాడంపల్లి, మనాల, మద్దుట్ల, గొర్రెగుండం, రామన్నపేట, గొల్లపల్లె ల్లో కరెంట్ ఉండదన్నారు.

కొడిమ్యాల మండలంలో..

కొడిమ్యాల, జూన్ 7: మండలకేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తునట్లు ట్రాన్స్‌కో ఏఈ రఘునాథ్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 వరకు కొడిమ్యాల, రామకిష్టాపూర్, కొండాపూర్, చింతల్లపల్లి గ్రామాల్లో కరెంట్ ఉండదని వెల్లడించారు.

కోరుట్ల పట్టణంలో..

కోరుట్ల, జూన్ 7: పట్టణంలోని కల్లూరు రోడ్డు, పట్టణ శివారు పెద్ద గుండు విద్యుత్ సబ్ స్టేషన్‌లలో మరమ్మతు పనుల నేపథ్యంలో శనివారం కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పట్టణ ఏఈలు శ్యాం, సత్యనారాయణ వేర్వేరు ప్రకటనల్లో శుక్రవారం తెలిపారు. బిలాల్‌పురా, అర్బన్ కాలనీ, ఎస్కోనిగుట్ట, ఆదర్శనగ ర్, వేములవాడ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల నుంచి 6 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వెల్లడించారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి

మండల పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న అధికారులు

కోరుట్ల రూరల్, జూన్ 7 : ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేశామని ఎంపీపీ తోట నా రాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కాన్ఫరెన్స్ హాల్‌లో సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ఐదేండ్లు పూర్తవుతున్నదని చెప్పారు. ఇదే పాలకవర్గం చివరి సమావేశం అని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో కోరుట్ల మండలాన్ని అభివృద్ధి చేసినందుకు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అవార్డు , రూ.25లక్షల ప్రోత్సాహన్ని అందుకున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో ప్రతి గ్రామంలో పార్టీలకతీతంగా పనులు చేపట్టామన్నారు. కాగా వైస్ఎంపీపీ చిటీ స్వరూప చివరి సమావేశం కావడంతో భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం వివిధ శాఖల అధికారుల పనితీరును వివరించారు. గ్రామాల్లో నిరంతరం విద్యుత్ సరఫ రా అయ్యేలా చూడాలని, వైద్యులు గ్రామా ల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూ చించారు. చిన్నారుల తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. హరితహారంలో భాగంగా విద్యుత్ వైర్ల కింద కాకుండా ఇతర ప్రాంతా ల్లో మొ క్కలు నాటాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో నీరజ, సూపరింటెండెంట్ శ్రీనివాస్, జిల్లా సహకార సంఘాల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నర్సారెడ్డి పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

- పెగడపల్లి మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ శోభ

మాట్లాడుతున్న ఎంపీపీ శోభ

పెగడపల్లి జూన్ 7: అధికారులు బాధ్యతాయుతంగా పని చేసి సమస్యలు పరిష్కరించాలని పెగడపల్లి ఎంపీపీ గోళి శోభా-సురేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కాన్ఫరెన్స్ హాల్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పీపీ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కో రారు. తమ పాలక వర్గానికి ఇదే చివరి సమావేశం అని, ఇంత వరకు సహకరించిన పాలక వర్గ సభ్యులు, అధికారులకు ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. రైతులకు పూర్తిస్థాయిలో జీ లుగ విత్తనాలు అందించాలని మద్దులపల్లి ఎంపీటీసీ స్వాతి కోరగా, గొర్రెల యూనిట్ల లబ్ధిదారులకు వారు చెల్లించిన డబ్బులు తి రిగి చెల్లించాలని ఎల్లాపూర్ ఎంపీటీసీ ర వీందర్ ప్రస్తావించారు. మండలంలో అదనంగా పశువైద్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేయాలని ల్యాగలమర్రి ఎంపీటీసీ అంజయ్య కోరగా, ఇంకుడు గుంతల డబ్బులు చెల్లించాలని బతికపల్లి ఎంపీటీసీ అనసూర్య విజ్ఞప్తి చేశారు. మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రం చేయించాలని ఎంపీటీసీ రవీందర్ కో రారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీ వో మహేందర్, విండో చైర్మన్ కర్ర భా స్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు విజయలక్ష్మి, శోభ, సుప్రి య, డీఈలు అశ్విన్, మురళి, సీడీపీవో న ర్సింగ రాణి, ఏఈలు శ్రీనివాస్, శంషేర్‌అ లీ, కీర్తి మారెడ్డి, వైద్యాధికారులు రమ, శ్రీ కాంత్, ఏపీఎం సమత, ఏపీవో అనిల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర ఉన్నారు.

పాఠశాలల్లో పనులు పూర్తిచేయండి

- ఎంపీపీ భీమేశ్వరి
- బడిబాటపై సమీక్షా సమావేశం

బడిబాటపై సమీక్షిస్తున్న ఎంపీపీ భీమేశ్వరి

ఇబ్రహీంపట్నం,జూన్ 7 : బడిబాటపై మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయులతో ఎంపీపీ జాజాల భీమేశ్వరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 19 పాఠశాలల్లో అమ్మబడి కింద మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. వెంటనే పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని నిర్దేశించారు. విద్యార్థుల సంఖ్య పెంపుపై దృష్టిపెట్టాలని కోరారు. పదో తరగతిలో అత్యధిక మా ర్కుల సాధనకు కృషి చేసిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంఈఓ ఆ నందరావు, ఏపీఎం కృపాకర్, ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రెమ్యునరేషన్ విధానాన్ని మార్చాలి

జగిత్యాల, జూన్ 7: ఇంటర్ వార్షిక, సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం చేసే సిబ్బంది రెమ్యునరేషన్ విధానాన్ని మార్చాలని జగిత్యాల ఇంటర్మీడియట్ స్పాట్‌వాల్యుయేషన్ కేంద్రంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధ్యాపకులు నిరసన తెలిపారు. పారితోషికం అందించడంలో జాప్యం చేయడంతో ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని కోరారు. అనంతరం క్యాంపు అధికారి బీ నారాయణకు వినతిపత్రం అందించారు. ఇందులోటీజీజేఎల్ఏ-475 జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, కోశాధికారి చలిమల జయపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రచన, స్టేట్ కౌన్సిలర్లు కంకణాల శ్రీనివాస్, కాశవేణి శ్రీనివాస్, నేతలు శ్రీహరి, వంశీకృష్ణ, చంద్రశేఖర్, సంతోష్, ప్రసాద్, రమేశ్, రతన్ సింగ్, నరసింగం, శ్రీకాంత్, వై. శ్రీనివాస్, భాస్కర్, సుమన్, బాలకృష్ణ రెడ్డి, అనిల్, చంద్రశేఖర్, ప్రశాంత్, శ్రీలత, మాధవి, సునీత, శిల్ప, క్రాంతి, రాజేశ్వరి ఉన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

రాయికల్, జూన్ 7 : రాయికల్ మండలంలోని భూపతిపూర్ జడ్పీస్కూల్‌లో 2011-12లో టెన్త్ పూర్తి చేసిన విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే పాఠశాల ఆవరణకు చేరుకొని తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం విందారగించి బైబై చెప్పుకుంటూ ఇండ్లకు వెళ్లిపోయారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, పడాల తిరుపతి, దుంపేట జగన్, కొల్లూరి రాజేందర్, ఎర్రండి రమేశ్, ముక్కెర శేఖర్, బొల్లె చిన్నయ్య, శ్రీనివాస్, ఆకుల రమేశ్, జక్కుల రాజేంద్రప్రసాద్, కోటేశ్వరరావు, భూపాల్‌రావ్ ఉన్నారు.

సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

సమ్మేళనంలో ఐతుపల్లి జడ్పీస్కూల్ పూర్వ విద్యార్థులు

17 ఏండ్ల తర్వాత ఒక్కచోటికి..

పెగడపల్లి జూన్ 7: మండలంలోని ఐతుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం 2006-07 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 17 ఏండ్ల తర్వాత ఒక్కచోటికి చేరుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. నృత్యాలతో హోరెత్తించారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. తమవంతుగా పాఠశాల అభివృద్ధికి చేయూతనందిస్తామని నిర్ణయించుకున్నారు. విందారగించిన అనంతరం తిరిగి ఇండ్లళ్లకు వెళ్లిపోయారు. తమ వంతుగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని పూర్వ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం హనుమండ్లు, తాడూరి హరిప్రసాద్, చెన్నూరి లక్ష్మినారాయణ, నర్సయ్య, సుగుణాకర్, గుండయ్య, గోపాల్‌రెడ్డి, పరశురాములు, అటెండర్ రామకృష్ణ, పూర్వ విద్యార్థులు రాకేశ్‌గౌడ్, మల్లేశం, సతీష్, రమేశ్, అనిల్, కనకయ్య, సాగర్, మమత, పద్మ, లావణ్య ఉన్నారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం

మల్యాల, జూన్ 7: మండలంలోని నూకపల్లి శివారులోని జగిత్యాల- కరీంనగర్ ప్రధాన రహదారిపై గల ఓ వ్యవసాయబావిలో ఓ మహిళ దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. మల్యాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన సాయిల రజిత అనే ఆశ కార్యకర్త శుక్రవారం ఉదయం బావిలో దూకింది. గమనించిన స్థానికులు 100 డయల్ ద్వారా మల్యాల పోలీసులకు సమాచారం చేరవేశారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది హుటాహుటిన చే రుకొని బావిలోకి దిగి రజితను కాపాడారు. చికిత్స కోసం జగిత్యాల దవాఖానకు తరలించారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియరాలేదు. వెంటనే స్పందించి మహిళ ప్రాణాలు కాపాడిన బ్లూకోల్ట్స్ సిబ్బంది హోం గార్డు సంపత్‌ను మల్యాల ఎస్ఐలు అబ్దుల్ రహీం, కుమారస్వామి అభినందించారు.

వ్యాక్సినేషన్‌పై శిక్షణ

మల్యాల, జూన్ 7: మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేసే సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లకు డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ నేతృత్వంలో శుక్రవారం బీసీజీ వ్యాక్సినేషన్‌పై శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో తిరిగి వ్యాధి గ్రస్తులను గుర్తించాలని సూచించారు. లక్షణాలు ఉన్నవారికి టీకాను వేయాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మౌనిక, పల్లె వైద్య కేంద్రాల వైద్యులు రాధ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పవిత్ర, రాజశ్రీ ఉన్నారు.

11న కొండగట్టులో వేలం

మల్యాల, జూన్ 7: కొండగట్టు హనుమాన్ సన్నిధిలో చిన్న, పెద్ద జయంత్యుత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన ఇరుముడులు, దీక్షావిరమణ ద్వారా సమర్పించిన బియ్యం, మాలలు, పోకలు, ఖర్జూరాలు, ఇత్తడి గరిటెలు, ఎండు కుడుకలు, బూరు కొబ్బరికాయలకు ఈ నెల 11న వేలం వేయనున్నామని ఈవో ఆకునూరి చంద్రశేఖర్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలిచిన వారు రూ. 5 వేలు ఈవో, కొండగట్టు పేరిట డీడీని గానీ నగదును గానీ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

కొడిమ్యాల, జూన్ 7: పరిశుభ్రత మనందరి బాధ్యత అని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పూడూర్‌లో పర్యటించారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో నిల్వ ఉన్న నీటిని పారబోయాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు పరమేశ్వరి, సీహెచ్‌వో రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి మనోహర్ తదితరులు ఉన్నారు.

కేక్ కట్ చేసి..స్వీట్లు పంచి..

కేక్ కట్ చేస్తున్న నాయకులు

మల్లాపూర్, జూన్ 7: మండల కేంద్రంలోని స్థానిక భారతమాత కూడలి వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతుల వి వాహ వార్షికోత్సవాన్ని శుక్రవా రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు, గ్రామస్తులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఇక్కడ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట రాజేశ్, పట్ట ణ అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రస్మా కార్యవర్గం

ధర్మపురి, జూన్ 7: మండలంలోని ప్రైవేట్ పాఠశాలల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ట్రస్మా ముఖ్య సలహాదారు సంగనబట్ల దినేశ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గట్ల శ్రీనివాస్, చిలువేరి శ్యాంసుందర్, అధ్యక్షుడిగా జాజాల రవీందర్, ఉపాధ్యక్షుడిగా అరికెల సతీశ్, ప్రధాన కార్యదర్శి గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, కోశాధికారి చల్లా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఇన్నారపు హమేశ్, నరేశ్‌ను ఎన్నుకున్నారు. వీరిని ట్రస్మా బాధ్యులు అభినందించారు.

పీహెచ్‌సీలో పండ్ల పంపిణీ

కథలాపూర్, జూన్ 7 : కథలాపూర్‌లో జడ్పీటీసీ నాగం భూమయ్య జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, నాయకులు నాంపెల్లి లింబా ద్రి, ఎం.డీ రఫీ, గుండారపు గంగాధర్, కల్లెడ శంకర్, మిర్యాల వెంకటేశ్వర్‌రావు, మంచాల మహేశ్, గట్ల మహేశ్, సబ్బని గంగు తదితరులు ఉన్నారు.